ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

TUESDAY 25TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 235 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 25 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 235 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

ముంబయి,నవంబర్24 ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ముంబయి నుంచి డెహ్రాడూన్ కు బయల్దేరిన ఇండిగో 6ఇ5032 విమానాన్ని మార్గం మధ్యలో ఆకస్మాత్తుగా ఓ పక్షి ఢీకొంది. అప్రమత్తమైన పైలట్.. వెంటనే విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ క్రమంలో విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండిగో

➤ 2వ పేజీలో..

## జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గరేటర్ కార్పోరేటర్లకు కెటిఆర్ దిశానిర్దేశం

హైదరాబాద్,నవంబర్24(అక్షరం న్యూస్)
జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు పెట్టినా సిద్ధంగా ఉండాలనిబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్రస్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు,

➤ మిగతా 2వ పేజీలో..



## కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

### ఎకరం ధర రూ.137.25 కోట్లు

హైదరాబాద్,నవంబరు 24 (అక్షరం న్యూస్)
హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఎకరం ధర రూ.137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊ.ఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో

➤ మిగతా 2వ పేజీలో..

## సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

### సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం

హైదరాబాద్,నవంబరు 24 (అక్షరం న్యూస్)సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమా దం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్ప కూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడం తో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐ లోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో

➤ మిగతా 2వ పేజీలో..

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

- చదువుతోనే ఉజ్వల భవిష్యత్
- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ది
- అభివృద్దికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి




కొడంగల్,నవంబరు 24 (అక్షరం న్యూస్)
మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజ కవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నాననని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవు తాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నా మన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్

➤ మిగతా 2వ పేజీలో..



## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

### రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

అయోధ్య,నవంబరు 24 (అక్షరం న్యూస్)ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ

➤ మిగతా 2వ పేజీలో..



## తిరుచానూరులో అంగరంగ వైభవంగా రథోత్సవం

### రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం

తిరుపతి,నవంబర్24 తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. అనంతరం అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల

➤ మిగతా 2వ పేజీలో..

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

### రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని ఆరుగురు దుర్మరణం



చెన్నై,నవంబర్24 తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం

➤ మిగతా 2వ పేజీలో..

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

### కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

ముంబై,నవంబర్24 భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు

➤ మిగతా 2వ పేజీలో..

## ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- జమ్మికుంటలో ఆధునిక వైద్య పరకరాలు ప్రారంభించిన బండి

కరీంనగర్,నవంబరు 24 పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా

➤ మిగతా 2వ పేజీలో..

# నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన..

➢ మొదటి పేజీ తరువాయి

భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక-సాంస్కృతిక-ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యానం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు

# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

➢ మొదటి పేజీ తరువాయి

వినియోగించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గిపోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపాయలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్ధారణ అయితే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

➢ మొదటి పేజీ తరువాయి

కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ



కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# సనత్‌నగర్ ఇఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

➢ మొదటి పేజీ తరువాయి

కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# వేధింపుల భర్తను కడతేర్చిన భార్యలు

## పెట్రోల్ పోసి నిప్పంటించిన ఇద్దరు పెళ్లాలు

నిజామాబాద్,నవంబర్24 మద్యం సేవించి తరచూ వేధిస్తున్న భర్తను ఇద్దరు భార్యలు కలసి మట్టుబెట్టారు. దారుణంగా హత్య చేశారు. ఆయన ఇద్దరు భార్యలు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం దేవక్కపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవక్కపేటకు చెందిన మలవత్ మోహన్ (42)కు ఇద్దరు భార్యలు కవిత, సంగీత ఉన్నారు. మోహన్ తరచూ మద్యం తాగుతూ.. భార్యలతో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి వారిద్దర్నీ గదిలో బంధించాడు. దీంతో విసిగిపోయిన భార్యలిద్దరూ అతడిని వదిలించుకోవాలనుకున్నారు. పథకం ప్రకారం.. సోమవారం ఉదయం పెట్రోల్ కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న మోహన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో మంటలు అంటుకొని మోహన్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు. మృతుడి సోదరుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈఘటన గ్రామంలో సంచలనం రేపింది. సర్వత్రా ఇదే అంశంపై చర్చించారు. భార్యల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

# చెవిరెడ్డికి అస్వస్థత..ఆస్త్రికి తరలింపు

విజయవాడ,నవంబరు 24 వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయనను వైద్య పరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గతకొంతకాలంగా వెరికోస్ వెయిన్స్‌తో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే చెవిరెడ్డి అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆస్పత్రిలో ఆయనకు వైద్యం అందిస్తున్నారు. అనంతరం డాక్టర్లు మీడియాకు చెవిరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.కాగా, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఏపీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ కేసును సిట్ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న వారిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు అరెస్ట్ చేసిన వారిలో చెవిరెడ్డి కూడా ఉన్నారు. ఆయనను పలు దఫాలుగా సిట్ అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మద్యం స్కాం ద్వారా చెవిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు భారీస్థాయిలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆస్తులను జప్తుచేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అధికారులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.

# తిరుచానూరులో అంగరంగ వైభవంగా రథోత్సవం

➢ మొదటి పేజీ తరువాయి

ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వవాహనంపై దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

➢ మొదటి పేజీ తరువాయి

దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమ య్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

➢ మొదటి పేజీ తరువాయి

సంస్థ అధికార ప్రతినిధి ఒకరు అధికారికంగా వెల్లడించారు. ఆ సమయంలో విమానంలో సుమారు 186 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ప్రత్యామ్నాయంగా మరో విమానం ద్వారా సర్వీసును పునరుద్ధరించింది ఎయిర్‌ఇండియా. ఈ స్వల్ప విరామంలో ప్రయాణికులకు విమానయాన సిబ్బంది అల్పాహారం అందించినట్టు అధికారులు తెలిపారు.

# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

➢ మొదటి పేజీ తరువాయి

ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పది రోజుల క్రితం ముంబై లోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది.1958లో దిల్ భీ తేరా హమ్ భీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.

# జిహెచ్‌ఎంసి ఎన్నికలకు సిద్దంగా ఉండాలి

➢ మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీయాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబోతున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించారు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరేటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబడిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

# కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు. కాగా, నియోపొలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.

# మానేరు వాగు చెక్ డ్యామ్ ధ్వంసం అయినా ప్రాంతాన్ని పరిశీలించిన

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం
- హైదరాబాద్ ఫోరెన్సిక్ నిపుణుల బృందంతో ఆధారాల సేకరణ



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 24/అక్షరం న్యూస్:

జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామ శివారులో మానేరు వాగుపై నిర్మించిన చెక్ డ్యామ్ దెబ్బతిన్న ఘటనపై జిల్లా యంత్రాంగం దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సంయుక్తంగా ఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.నవంబర్ 21వ తేదీ రాత్రి సమయంలో ఈ చెక్ డ్యామ్ దెబ్బతిన్న విషయం తెలిసిందే. అయితే ఈ ఘటన నీటి ప్రవాహానికి సహజంగా జరిగిందా? లేక ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా విధ్వంసానికి పాల్పడ్డారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఘటనా స్థల పరిశీలనలో భాగంగా అధికారులతో పాటు హైదరాబాద్ నుండి వచ్చిన ఫోరెన్సిక్ ల్యాబ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్ రాజ్ నేతృత్వంలోని బృందం, కరీంనగర్ క్లూస్ టీం సభ్యులు, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్లు రాజు, స్వర్ణజ్యోతి అక్కడ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. “ఈ ఘటనకు గల అసలు కారణాలను వెలికితీయడానికి పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నాం. సాంకేతిక నిపుణుల సహకారంతో అక్కడి నుండి నమూనాలు సేకరించాము. వీటిపై ప్రయోగశాలలో అవసరమైన పరీక్షలు నిర్వహించి, సమగ్ర నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటాము” అని తెలిపారు.

నివేదిక ఆధారంగా ఎవరైనా బాధ్యులని తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ , సి పి తో పాటు, హుజురాబాద్ ఏసీపీ మాధవి , పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, జమ్మికుంట పట్టణ, రూరల్, ఇన్స్పెక్టర్లు రామకృష్ణ గౌడ్, లక్ష్మీనారాయణ , ఎస్సైలు శేఖర్ రెడ్డి , ఆవుల తిరుపతి , నీటి పారుదల శాఖ అధికారులు , ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రజలు సద్వినియోగం చేసుకోండి.

- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- జమ్మికుంట, హుజూరాబాద్, ఆసుపత్రులకు దాదాపు రూ.3 కోట్ల రూపాయల విలువైన వైద్య పరికరాలను
- అందజేసిన కేంద్రమంత్రి.



కరీంనగర్/హుజురాబాద్/నవంబర్ 24/అక్షరం న్యూస్

: హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు అధునాతనమైన సౌకర్యాలను కల్పించాలని ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కోటి 50 లక్షల రూపాయలతో రెండు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో విలువైన వైద్య పరికరాలను అందించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి నూతన పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వఆసుపత్రికి వచ్చే రోగులపై రూపాయి భారం పడకుండా ఉచితంగా వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రులుకు వచ్చే పేద రోగులను టెస్టుల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులకు పంపొద్దు. వారిపై భారం మోపద్దు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేదే పేదలు. వారికి రూపాయి ఖర్చు లేకుండా పూర్తి చికిత్స చేసి పంపేలా చర్యలు తీసుకోండి.”అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆసుపత్రుల్లో ప్రజలకు ఉపయోగపడే ఈసీజీ మిషన్, అల్ట్రాసౌండ్ మిషన్, మల్టిపురా మానిటర్, ఆటోక్లేవ్(లార్జ్), డయా థెర్మా మిషన్, అనెస్థిషియా వర్క్ స్టేషన్, ఈఎన్టీ హెడ్ లైట్, ఫెటల్ మానిటర్ సహా మొత్తం 15 వైద్య పరికరాలను అందించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి వైద్య సౌకర్యం లేదని ప్రజల ఎవరు కూడా ప్రవేట్ ఆసుపత్రులను ఆశ్రయించకూడదనే ఉద్దేశంతోనే పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఉన్న ప్రతి ప్రభుత్వ ఆసుపత్రులకు మెరుగైన వైద్య పరికరాలను అందిస్తున్నట్లు బండి సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ, ఆర్డిఓ, ఆస్పత్రి సూపరిండెంట్ లు, డాక్టర్స్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-

కసముద్రం మండల పరిధి లోని అమీనాపురం గ్రామంలో 23వ తేదీన రాత్రి బట్టు సుధాకర్ తండ్రి ఐలయ్య ,35 సం లు మరియు వేలుపు గొండ ఎలియ తండ్రి రామయ్య , 48 సం లు అనే ఇద్దరు వ్యక్తుల ఇండ్లలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడినారు,బంగారం,వెండి మరియు నగదు 10000 వేల రూపాయాలు దొంగ తనం చేసారు అని పోయిన ఆభరణాలు మరియు నగదు అన్ని 1,12,000 ( ఒక లక్ష పన్నెండు వేల రూపాయాలు ) ఉంటాయని పిర్యాదుల దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తున్నామని కేసముద్రం ఎస్సై కే .క్రాంతికిరణ్ తెలిపారు.

# నాణ్యత లోపం వల్ల చెక్ డ్యాం కొట్టుకుపోయిందా

- లేక ఎవరైనా ధ్వంసం చేశారా ?
- చెక్ డ్యాం ధ్వంసం పై దర్యాప్తు ప్రారంభించాము.
- హుజరాబాద్ ఏసిపి మాధవి.



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 24/అక్షరం న్యూస్: జమ్మికుంట మండలంలోని శంభునిపల్లి గ్రామంలోని చెక్ డాం నాణ్యత లోపం వల్ల కొట్టుకుపోయిందా? లేక ఎవరైనా కావాలనే ఉద్దేశంతోనే ధ్వంసం చేశారా? అనే కులంలో కోణంలో దర్యాప్తు ప్రారంభించినట్లు ఏసిపి మాధవి తెలిపారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ మాధవి మాట్లాడుతూ... సుమారు మూడు కోట్ల రూపాయల విలువ చేసే తనుగుల చెక్ డ్యాం ధ్వంసం కావడంపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. చెక్ డ్యామ్... సాధారణంగానే కొట్టుకుపోయిందా? లేక ఎవరైనా కుట్రపూరితంగా ధ్వంసం చేశారా? అనే రెండు ప్రధాన కోణాలలో దర్యాప్తు జరుగుతోందని ఆమె స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి, పోలీసులు ఇప్పటికే పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఏసీపీ మాధవి వెల్లడించారు.చెక్ డ్యాం ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ దర్యాప్తుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్, పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలోని అన్నం ఫౌండేషన్ కు కుటుంబ సమేతంగా హాజరైన రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి కరుణాకర్ రెడ్డి.



ఖమ్మం జిల్లా / ఖమ్మం /నవంబర్ 24/ అక్షరం న్యూస్ -:

అన్నం ఫౌండేషన్ లో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు, తల్లిదండ్రులు లేని అనాధలకు అండగా ఉంటూ అనాథ శవాలకు దాన కార్యక్రమాలు మరియు సేవలు నిర్వహిస్తున్నారు. సంస్థ ఇక్కడ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల అన్ని వివరాలు తెలుసుకుని ఖమ్మం జిల్లాలోని అన్నం ఫౌండేషన్ కు కుటుంబ సమేతంగా హాజరైన రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి కరుణాకర్ రెడ్డి, స్రవంతి రెడ్డి వారి కుమార్తె కనిష్క రెడ్డి ఈ సందర్భంగా వారి కుమార్తె కనిష్క రెడ్డి అన్నం ఫౌండేషన్ కు కొంత డొనేషన్ కూడా చేయడం జరిగింది. సంస్థ దినదినం అభివృద్ధి కావాలని అనాధలను అన్ని విధాలా ఆదుకోవాలని కోరుకున్నది. సంస్థ నిర్వాహకులు

అన్నం శ్రీనివాస్ అనేకమంది మానసిక వికలాంగులకు అనాధలకు, అనాధ శవాలకు శవదాన కార్యక్రమం కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా అన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ మీలాంటి విద్యార్థులు యువతి యువకులు ఇలాంటి సామాజిక సేవలో పాల్గొని సమాజం కోసం పనిచేయాలని కోరడం జరిగింది .

# వక్ఫ్ ఆస్తుల్ని “ ఉమ్మిద్ “పోర్టల్ లో నమోదు చేసుకోవాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 24/ అక్షరం న్యూస్:ం

మైనారిటీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన ఉమ్మిద్ పోర్టల్ లో వక్ఫ్ ఆస్తుల్ని డిసెంబర్ 5వ తారీఖుకు ముందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జామియతే ఉలేమా ఏ హింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ కరీం రషాది సూచించారు. సోమవారం జామియతే ఉలేమా ఏ హింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణ బూడిది గడ్డ మదర్సా లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మౌలానా అబ్దుల్ కరీం రషాది పాల్గొని మాట్లాడుతూ...మన ఆధీనంలో ఉన్న మసీదులు ,దర్గాలు ,స్మశాన వాటికలు, మదర్సాలు మరియు వక్ఫ్ కు చెందిన ఇతర ఆస్తులను తగిన పత్రాలను ఉమ్మిద్ పోర్టల్ లో నమోదుకు సమర్పించాలని, ఇందులో భాగంగా ఈ నెల 26న రైల్వే స్టేషన్ వద్దగల జామియా మస్జిద్ నందు ఉమ్మిద్ పోర్టల్ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఎటువంటి సందేహాలు, సమస్య ఉన్నా పరిష్కారం చేసుకునే వెసులుబాటు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు హాఫీజ్ జలీల్, మౌలానా అన్వర్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల పార్టీ నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహణ



మద్నూర్ /నవంబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల తో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగిందని పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ తెలిపారు. సోమవారం రోజున మెనూర్ గ్రామంలో గోవింద్ గృహ ఆవరణలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే హాజరు కావడం జరిగింది. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాలు అభివృద్ధి చెందటం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ వ్యవస్థ మెరుగు పర్చి గ్రామ ప్రజలకు సదుపాయాలు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలు, తప్పుడు వాగ్దానాలు ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు పర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ గ్రామాల నుండి కార్యకర్తలు తండోప తండోపాలుగా రావడం జరిగింది. సభ ప్రాంతం ఒక జాతర లాగా, పెళ్లి ప్రాంగణం లాగా కార్యకర్తలతో నిండి పోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షుడు బన్సీ పటేల్, మద్నూర్ మాజీ సర్పంచ్ ధరస్వార్ సురేష్, సూసైటీ మాజీ చైర్మన్ పాకాల్వర్ విజయ్, మాజీ సర్పంచ్ కాశినాథ్ పటేల్, మాజీ కోప్షన్ మెంబర్ నిజమోద్దీన్, గఫ్ఫార్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ చిరాలు పంపిణి



మద్నూర్ / నవంబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ఇందిరమ్మ మహిళ శక్తి చిరాలు పంపిణి చేయడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు తెలిపారు. సోమవారం రోజున పెద్ద శక్కారగా గ్రామంలో మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్ స్థానిక మహిళలకు చిరాలు పంపిణి చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాలలో మహిళలకు చిరాలు పంపిణి చేయడం జరిగింది. చిరాలు అందుకున్న మహిళలు నాణ్యమైన చిరాలు రావడం తో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో చౌలవార్ హన్మాండ్లు, విట్టల్ గురూజీ, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ డా. కడియం కావ్యను కలిసిన నూతన డిసిసి అధ్యక్షులు



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 24:

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను నూతనంగా ఎన్నికైన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య నూతన డిసిసి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూనూతన డీసీసీ నాయకత్వం పార్టీ ఆదర్శాలు, ప్రజా సమస్యలపై మరింత చురుకుగా పనిచేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసాన్ని నెలకొల్పే బాధ్యత ఇప్పుడు తమపై ఉందన్నారు.హన్మకొండ, వరంగల్ ప్రాంతాల్లో అభివృద్ధి %-% సంక్షేమం %-% సేవ అనే మూడు స్తంభాలపైనే పార్టీ బలోపేతం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేస్తే కాంగ్రెస్‌కు మరింత ప్రజాభిమానాన్ని అందించడం ఖాయం అన్నారు.గ్రామీణ స్థాయి నుండి బూత్ స్థాయికి వరకు ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగాలని, ప్రజల్లో కనిపించే చిన్న సమస్య కూడ



వినిపించేలా వ్యవస్థను బలపరచాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు గడ్డకట్టిన వ్యవస్థలకు కొత్త ఊపిరి పోసినట్టేనని, ఈ సంక్షేమం ప్రజల దాకా చేరే విధంగా డీసీసీ నాయకత్వం పటిష్టంగా పని చేయాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం కోఆర్డినేషన్, క్రమశిక్షణ, కృషి అనే మూడు అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని ఆమె కోరారు

## 29 చట్టాలను తొలగించి 4 చట్టాలను చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాలని పిలుపునిచ్చిన ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / నవంబర్ 24/ అక్షరం న్యూస్ –:

ది. 24/11/2025 సోమవారం రోజున రుద్రంపూర్ నందు ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, రజాక్ మాట్లాడుతూ భారత పారిశ్రామిక రంగాన్ని దేశ విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు చట్ట స్వభావం లేని నల్ల చట్టాలను సింగరేణి కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తూ మంగళవారం మైన్స్ ఓపెన్ కాస్ట్ మరియు డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్న ప్రతి ఉద్యోగి ఈ కుట్రకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నీరస తెలపాలని ఐఎన్ టియుసి, ఏ ఐ టీ యు సీ, సిఐటియు, టీబీజీకేఎస్, అన్ని సంఘాల నాయకులకు పిలుపునివ్వడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, ఈ యొక్క నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ కమిటీ మెంబర్స్ సకినాల సమ్మయ్య, పోశ%శీ% శ్రీనివాస్, యం.కొమురయ్య, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, కె. నటరాజ్,డి.శంకర్ బాబు, మల్లికార్జున రావు, భాను కమల్, భరత్, నాయకులు రాజశేఖర్, కొలుగురు శ్రీనివాస్, కే.కుమార్, మంగ.రమేష్, కొప్పుల కుమార్, కిరణ్, నాగుల శంకర్, డి శ్రీనివాస్, కుమారస్వామి, రంగినేని వెంకటేశ్వరరావు, గుత్తుల రవి, మిత్రులు శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్ష్యునికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





మద్నూర్ /నవంబర్ 24 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామారెడ్డి జిల్లా నూతన డిసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ కు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సురేష్ సీనియర్ నాయకుడు చౌలవార్ హన్మాండ్లు ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కాంతారావు క్యాంపు కార్యాలయం లో నూతన డిసిసి అధ్యక్ష్యుడు మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు సాయి పటేల్ కు శాలువా పూల మాల వేసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు. జుక్కల్ నియోజక వర్గం నుండి జిల్లా డిసీసీ అధ్యక్ష్యుడిగా ఎన్నుకోవడం పట్ల నియోజక వర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.డిసీసీ జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ అందరం కలిసి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. వచ్చే స్థానిక సర్పంచ్, ఎంపీటీసి, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వర్గాల వారి యొక్క సహాకారం తో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ గ్రామాన ఓటర్లకు అవగాహన కల్పించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలుపుంచుకుందాం అనీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరస్వార్ సాయిలు, చౌలవార్ హన్మాండ్లు, మీర్జాపూర్ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, విట్టల్ గురూజీ, కొండా గంగాధర్, సంగయప్ప, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## రఘునాథపల్లి ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ ఏడిఈగా బాధ్యతలు చేపట్టిన సుధాకర్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 24 :

రఘునాథపల్లి ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ ఏడిఈ గా పి, సుధాకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.అయన గతంలో నర్మెట్ట ఏఈగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్ పై రఘునాథపల్లి సబ్ డివిజన్ ఏడిఈ గా విధుల్లో చేరడం జరిగింది.నూతనంగా ఏడిఈ విధుల్లో చేరిన సుధాకర్ ను ఎలక్ట్రిసిటీ సిబ్బంది అయన కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఏడిఈ అనిల్ కుమార్,రఘునాథపల్లి ఖిలాషాపురం ఏఈలు రాహుల్, రవిందర్ సబ్ ఇంజనీర్ శ్రీధర్, రవీందర్, ఫోర్ మెన్ ఈర్య నాయక్,రాజు తదితరులు పాల్గొన్నారు

## గౌరవెల్లిలో చీరల పంపిణీ



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్24(అక్షరం న్యూస్)

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలకు మహిళా సంఘాల సభ్యులకు సోమవారం ఏపీఎం సురేందర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు చీరలు అందుకొని చాలా సంతోషపడ్డారు. కాంగ్రెస్ సర్కారు మహిళలకు పెద్దపీటా వేయడం ఆనందకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో చీరలు నాణ్యతగా ఉండేవి కావని ఇప్పుడు వచ్చిన చీరలు మంచి నాణ్యతగా డిజైన్ తో ఉన్నాయని అన్నారు. మాకు చీరలు అందించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చీకట్ల కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాండ్రాల దాము, సోషల్ మీడియా నాయకుడు మంద పరుశురాం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి సదానందం, సిఏ జ్యోతి, కార్యదర్శి నిర్మల, వివో సంఘాల అధ్యక్షులు, మహిళా మణులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎక్స్రే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



వెన్నంపల్లిలో టిబి ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా, నవంబర్ 24 అక్షరం న్యూస్

:మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో టిబి ముక్తి భారత్ అభినయ్ కార్యక్రమములో భాగంగా సోమవారం ఛాతి ఎక్స్రే, తేమడ పరీక్షలు నిర్వహించారు. టీబీ వ్యాధి కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు హెచ్.ఈ ఓ లక్ష్మణ్ తెలిపారు. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చెమటలు పట్టడం, గొంతు భాగంలో గడ్డలు ఏర్పడడం తదితర లక్షణాలు కనబడితే టీబీ వ్యాధిగా గుర్తించవచ్చు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో టీబీ మందులు ఉచితంగా అందివ్వనున్నట్లు తెలిపారు. 101 మందికి ఎక్స్రే వైద్య పరీక్షలు నిర్వహించినట్లు హెచ్ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జి, శైలజ, స్టాఫ్ నర్స్ సౌమ్య, గ్రామ కార్యదర్శి శ్రావణ్, ఆశాలు రజిత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాధన్ హిప్పర్గ గ్రామంలో ఇందిరమ్మ మహిళ శక్తి చిరాలు పంపిణి



మద్నూర్ /నవంబర్ 24 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

డోంగ్లీ మండలం మాధన్ హిప్పార్గా గ్రామంలో ఇందిరమ్మ మహిళ శక్తి చిరాలు పంపిణి చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షుడు గజానంద్ దేశాయి తెలిపారు. సోమవారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉమాకాంత్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగేష్ పటేల్ మహిళ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు చిరాలు పంపిణి చేశారు. చిరాలు అందుకున్న గ్రామ మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. గత ప్రభుత్వం కంటే ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో మహిళలకు నాణ్యమైన చిరాలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు దేశాయి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాలలో సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచులలో మహిళలకు చోటు కల్పించి వారికి కూడా రాజకీయ అనుభవాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో డోంగ్లీ మండల అన్ని వర్గాల ప్రజల యొక్క సహాకారం ఆశీర్వాదం తో గ్రామాలలో సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలుపించుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఎన్టిపిసి రామగుండం 7వ యూనిట్లో అంతరాయం 4 వ యూనిట్ వార్షిక మరమ్మత్తులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లోని 500 మెగావట్ల ఏడవ యూనిట్లో బాయిలర్ ట్యూబ్ లీకేజీ తో ఉత్పత్తి నిలిపివేశారు. గత రెండు రోజులుగా ఈ యూనిట్లో యుద్ధ ప్రాతిపదికన మారమ్మత్త పనులు జరుగుతున్నాయి. బుధవారం కల్లా యూనిట్లో తిరిగి విద్యుత్ ఉత్పత్తి జరిగే అవకాశం ఉంది. ఈనెల 18 నుంచి 500 మెగావాట్ల నాలుగో యూనిట్ వార్షిక మరమ్మత్తుల కోసం నిలిపివేశారు. సుమారు 45 రోజులపాటు ఈ యూనిట్లో వార్షిక మరమ్మత్తులు జరుగుతాయి. ప్రస్తుతం వార్షిక మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నారు. దీంతో ఇంటికి రామగుండంలో ప్రస్తుతం 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలిగింది. మిగతా యూనిట్లలో కూడా పూర్తిస్థాయిలో విద్యుత్పతి జరగడం లేదు. దేశవ్యాప్తంగా పవర్ డిమాండ్ లేకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

## ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగింపు చర్యలు చేపట్టిన ఎస్సై



హుస్నాబాద్/సిద్దిపేట నవంబర్ 24(అక్షరం న్యూస్)

రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు మీదకి వచ్చిన చెట్లను తొలగింపు చర్యలు చేపడుతున్నట్టు హుస్నాబాద్ ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపారు.సోమవారం, మండలంలోని పోతారం(ఎస్) మీర్జాపూర్ రోడ్డులో రోడ్డు మార్గానికి అడ్డుగా, ప్రమాదకరంగా పెరిగిన చెట్లను ట్రాక్టర్, పోలీస్ సిబ్బంది సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రోడ్డు పక్కన పెరిగిన చెట్లు గుబురుగా తయారై, ఎదురుగా వచ్చే వాహనాలు వాహనదారులకు కనిపించకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ ప్రమాదాల తీవ్రత అధికమైతే మృత్యువాత పడుతున్నారు. వాహనం నడిపే సమయంలో మద్యం సేవించకూడదు అన్నారు. ఆటోల్లో ప్రయాణికులను పరిమితికి మించి తరలించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మొగిలినాయక్,కానిస్టేబులు సంపత్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజు పటేల్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహణ



మద్నూర్ /నవంబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి

డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్ష్యుడు రాజు పటేల్ పుట్టిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం రోజున డోంగ్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు పటేల్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేస్తూ కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రాజు పటేల్ అభిమానులు పుదీనా మాల వేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, బందు మిత్రులు, చరవాణి, సోషల్ మీడియా ద్వారా రాజు పటేల్ కు పుట్టిన వేడుకలు తెలియ జేశారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రాజు పటేల్ ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో డోంగ్లీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష్యుడు గజానంద్ పటేల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, నాగేష్ పటేల్, యునుస్ పటేల్, అఫ్సర్ పటేల్, గౌస్ పటేల్ , మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వాటనల్ వార్ రమేష్, అమూల్, జంషెడ్ వార్ అశోక్ పటేల్, సాయి బాబా కామట్ వార్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



# రాష్ట్రంలోని రూ.5 లక్షల కోట్ల విలువైన భూములు కాజేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుట్ర

**• మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 24 అక్షరం న్యూస్

కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' అనేది ఒక పాలసీ కాదు, రూ.లక్షల కోట్ల భూ కుంభకోణం కోసం రూపొందించిన స్కాం అని అన్నారు కేసీఆర్ పాలనలో పరిశ్రమలు, దవాఖానలు, ఐటీ పార్కులకు అనుమతులిస్తున్నట్టు పత్రికలు, టీవీల్లో వార్తలు వచ్చేవి, కానీ రేవంత్ పాలనలో ఓఆర్ఆర్ లోపల, బయట భూములు అమ్మకానికి పెట్టినట్టు వార్తలు వస్తున్నాయని అన్నారు రేవంత్ రెడ్డి తన సన్నిహిత రాజకీయ మధ్యవర్తులు, బంధువులు, తన అనుకూల రియల్ ఎస్టేట్ గ్రూపులకు అత్యంత విలువైన 9,292 ఎకరాల ప్రభుత్వ భూములను అప్పనంగా అప్పగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడు.బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, అజామాబాద్‌తో సహా హైదరాబాద్‌లోని కీలకమైన పారిశ్రామిక క్లస్టర్లలో ఉన్న సుమారు 9,292 ఎకరాల భూమిని హెచ్‌ఐఎల్‌టీపీ పేరిట తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నారు. ఈ భూముల మార్కెట్ విలువ ప్రస్తుతం ఎకరాకు రూ.40 కోట్ల నుంచి 50 కోట్ల వరకు ఉన్నది, వీటి మొత్తం విలువ రూ.4.5 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్ల వరకు ఉంటుంది. కానీ, సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ (ఎస్ఆర్వో) నిర్ధారించే ప్రభుత్వ విలువలో కేవలం 30% నగదుకే అప్పగించాలని చూస్తున్నారని ఆయన అన్నారు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అజామాబాద్ పరిశ్రమకు కేటాయించిన భూమిని సదరు వ్యక్తి మరొకరికి బదలాయిస్తే ఎస్ఆర్వో రేట్ల 200% అధికంగా చెల్లించాలని చట్టం చేశాం, కానీ, కాంగ్రెస్



సర్కారు ఎస్ఆర్వో రేటులో కేవలం 30% చెల్లించాలని భూ కేటాయింపులు చేయాలని చూస్తున్నది. ఎందుకు? ఎవరికి లాభం చేకూర్చడానికి..? ఇంతలా తగ్గించారని ప్రశ్నించారు.ఎస్ఆర్వో విలువ కంటే భూముల మార్కెట్ ధరలు నాలుగైదు రెట్లు ఎక్కువగా ఉన్నాయి, ఎస్ఆర్వో విలువలో 30% నగదు ప్రభుత్వ ఖజానాకు వెళ్తుండగా, మిగతా రూ.లక్షలాది కోట్లు నేరుగా ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్తాయి.ఔటర్ చుట్టుపక్కల భూములను టీజీఐఐసీ విలువ ప్రకారం కాకుండా సబ్ రిజిస్ట్రార్ విలువలో కేవలం 30 శాతానికే దారాదత్తం చేయాలని చూస్తోంది కాంగ్రెస్ సర్కార్ అని ఆరోపించారు.ఉద్యోగ, ఉపాధి కల్పన, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు పరిశ్రమలకు రాయితీతో భూములు కేటాయిస్తుంటాయి. 'ఉత్పత్తిని పెంచడానికి, ఉద్యోగాలు సృష్టించడానికి ప్రభుత్వాలు రాయితీ ధరలకే పారిశ్రామిక అవసరాల కోసం భూమిని కేటాయిస్తాయి. కానీ, ఇప్పుడు అవే భూములను ప్రైవేట్ వ్యక్తుల లాభాల కోసం క్రమబద్ధీకరిస్తున్నారు. ప్రజల నుంచి పారిశ్రామిక అవసరాల కోసం భూములను సేకరించి, ప్రైవేట్ వ్యక్తుల కోసం రెగ్యులరైజ్ ఎలా చేస్తారు..?

పారిశ్రామిక భూములకు వారం రోజుల్లోనే అనుమతి ఇవ్వాలట, అనుమతి ఇచ్చిన 45 రోజుల్లోనే డబ్బులు కట్టాలటఅంటే రెండు నెలల్లోనే ఆ భూములను అమ్మేయాలని చూస్తున్నారు. రెండు నెలల్లోనే రూ.5 లక్షల కోట్ల స్కామ్ ఖతం చేయాలని చూస్తున్నారు.

రూ.లక్షలాది కోట్ల విలువైన భూముల అంశంలో ఎందుకీ తొందరా.? ఎందుకీ వేగవంతమైన ప్రక్రియ అని ప్రశ్నించారు.ముంబై లాంటి మెట్రో నగరాల్లో ఇలాంటి భూములను వేలం వేసి ప్రభుత్వం ప్రజల ఆస్తిని ప్రభుత్వ ఖజానాకు చేరుస్తుంటే, ఇకడ మాత్రం రూ.5 లక్షల కోట్ల విలువైన భూమిని అప్పనంగా ప్రైవేట్ వ్యక్తుల లబ్ధి కోసం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. కనీసం రూ.50 వేల కోట్లను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన సొంత జేబులో వేసుకోవాలని చూస్తున్నారు'ముందు మూసీ నదీ తీరంలోని భూములు. తర్వాత మెట్రో రైలు భూములు. ఆ తర్వాత లగచర్ల గిరిజనుల భూములు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ భూములు. ఇప్పుడు 9,292 ఎకరాల పారిశ్రామిక భూములు.. రేవంత్‌రెడ్డి దృష్టి కేవలం రియల్ ఎస్టేట్ మాత్రమే అని నిరూపించుకుంటున్నారుమెగా భూ కుంభకోణంపై కేంద్రంలోని బీజేపీ స్పందించాలి

పెద్దలకు మాత్రమే లబ్ధి చేకూర్చే హెచ్‌ఐఎల్‌టీపీ పాలసీని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే పాలసీని ఉపసంహరించుకోవాలిలేకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ న్యాయపోరాటం చేస్తుంది

## బదిలీపై వెళ్తున్న ఎస్. ఐ. కొండా విజయ్ కు ఘనంగా వీడ్కోలు




మద్నూర్ / నవంబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ ఎస్. ఐ. గా విధులు నిర్వహించి బదిలీపై వెళుతున్న విజయ్ కొండా ను స్టేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు శాలువా తో సన్మానం చేశారు. సోమవారం రోజున మద్నూర్ స్టేషన్ లో సంవత్సరం పాటు విధులు సక్రమంగా ఉమ్మడి మండలాల ప్రజలకు అన్ని రకాలుగా అవగాహన కల్పిస్తూ శాంతి భద్రతల కోసం నిరంతరం కృషి చేస్తూ, చట్టాలను ప్రజలు గౌరవించే విధంగా, నేరాలు జరగకుండా, గుట్కా, మట్కా జూదాన్ని పూర్తి స్థాయిగా నిరోధించి ఉమ్మడి మండలాల ప్రజలకు ఫ్రెండ్లి పోలీస్ సేవాలు అందించిన సేవాలను ఉమ్మడి మండలాల ప్రజలు బదిలీపై వెళ్తున్న ఎస్. ఐ. కొండా విజయ్ కు మనస్ఫూర్తిగా అయన సేవాలకు కొనియాడటం జరిగింది. స్టేషన్ సిబ్బంది స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సమాజ సేవకుడు గడ్డంవార్ లక్ష్మణ్ బదిలీపై వెళ్తున్న ఎస్. ఐ. విజయ్ కొండా కు శాలువా, పూల మాల వేసి సన్మానం చేసి వీడ్కోలు పలుకడం జరిగింది.

## సబ్ డివిజనల్ ఇంజనీర్‌గా తౌటం రవీందర్ నియామకం



పెద్దపల్లి జిల్లా,నవంబర్ 24 అక్షరం న్యూస్:

మండల కేంద్రంలోని విద్యుత్ ఆపరేషన్ మెయింటెనెన్స్ విభాగంలో సబ్ డివిజనల్ ఇంజనీర్‌గా తౌటం రవీందర్ నియమితులయ్యారు. సోమవారం ఆయన నూతన పదవి బాధ్యతలను స్వీకరించారు.గతంలో రామగుండం మున్సిపల్ పరిధిలో విద్యుత్ విభాగంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన సేవలను చాటుకున్న రవీందర్ కి వచ్చిన ఈ ప్రమోషన్‌పై సహచర సిబ్బంది, స్థానిక ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపిన రవీందర్ మాట్లాడుతూ, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విద్యుత్ నిర్వహణ, ఆపరేషన్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు సమయానుకూల సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## మద్నూర్ ఎస్.ఐ గా జి. రాజు బాధ్యతలు స్వీకరణ




మద్నూర్ /నవంబర్ 24 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ ఎస్. ఐ. గా జి. రాజు సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఇక్కడ ఎస్. ఐ. గా విధులు నిర్వహించిన కొండా విజయ్ బి. బి. పేట్ బదిలి కావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన జి. రాజు మాట్లాడుతూ ఉమ్మడి మద్నూర్, డోంగ్లీ మండలాల్లో ప్రజలు ఐక్యమాత్యంగా ఉండాలని కోరారు. ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా కలిసి మెలిసి సోదర భావం తో ఉండాలని కోరారు. శాంతి భద్రతలకు కోసం పోలీస్ సిబ్బంది సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అక్రమ రవాణా మధ్య పానం, జూదం పై ఉక్కు పాదం మోపడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి మండలాల ప్రజలకు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. గ్రామ లలో కొత్త వ్యక్తులు సంచారించిన అనుమానం ఉన్న వారి గురించి పోలీసులకు తెలియజేయాలనీ కోరారు. ఆన్లైన్ మోసల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత మంచి మార్గాన్ని అనుసరించి మంచి పేరు ప్రకృత సాధించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలను నడపారాదని తెలిపారు. వాహనాలు నడుపేటప్పుడు నియమాలు నిబంధనలు హెల్మిట్, సీటు బెల్టు ధరించి నిమ్మదిగా వాహనాలు నడపాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దు ఉమ్మడి మండలంలో పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ పక్కడిబందిగా నిర్వహించి ఉమ్మడి మండలాల ప్రజలకు పోలీస్ సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**•అదనపు కలెక్టర్ డి.వేణు**

**•ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 24 అక్షరం న్యూస్

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో సామూహిక వందేమాతర గీతాలాపన

జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్) నవంబరు 24:

స్వాతంత్ర్య సంగ్రామ నినాదం వందేమాతరం గేయానికి 150పూర్తయిన సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సోమవారం సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి వ యిత్యాలు, బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్. ఉడుత రంజిత్, తుమ్మలపల్లి సోమేశ్వర్, విజయభాష్కర్ రెడ్డి, వసంత్, శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# మహిళలకుఇందిరమ్మ చీరలు పంపిణీ



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబరు 24:

ఆడపడుచులకు చీర సారె పెట్టి గౌరవించడం తెలంగాణ సాంప్రదాయమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉ పాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, తహసీల్దార్ ఫణికిషోర్, ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, ఎస్ఐ డి.నరేష్, గాదె మహేందర్ రెడ్డి, ఎండి.బాషుమియా. నీలం యువరాజ్, యాద రాములు, ఇబ్రహీం పాష, కడారి రవి, ఐకేపి ఏపిఎం ఎల్లస్వామి, సీసీలు రీనావతి, రమాదేవి, సరోజన, యాదగిరి, వివోఏలు పద్మావతి, షరీపా, కీర్తన, లక్ష్మి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు కమిటీ నియామకం



కొండాపూర్ డివిజన్ నవంబర్ 24 శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లో కాలనీ సంక్షేమ సంఘం గడువు ముగిసిన సందర్భంగా కొత్త సంక్షేమ సంఘం కమిటీ సభ్యులను ఎన్నుకొని ఎన్నికలు నిర్వహించడానికి అడక్ కమిటీ నిర్ణయించి సక్రమంగా ఎన్నికలు జరగడానికి ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా తెలిపారు. కమిటీ మెంబర్స్ ఎస్పీ కాసిం పీరా, వై లక్ష్మణరావు, పి యాదిరెడ్డి, బి సుమన్ కుమార్, వి శ్రీరాములు, పి ధనుంజయ్, పి వెంకట్, మాజీ అధ్యక్షులు బలరాం యాదవ్, శివకుమార్ సమక్షంలో నియమించడం జరిగినది ,ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీవాసుల లందరూ పై కమిటీకి ఎలక్షన్ సక్రమంగా నిర్వర్తించేందుకు వారికి సహకరించవలసినదిగా, వారు కానీ వారి తరుపున వ్యక్తులు గాని మీ వద్దకు వస్తే మీరు మీ వివరాలను తెలిపి ఓనర్ ఐడి కార్డు పొందవలసినదిగా కోరుతూ, ప్రధాన సమస్యలు గుర్తించి మౌలిక వసతులు కల్పించడానికి అందరం కృషి చేయాలని, కొత్తగా ఎన్నుకునే అభ్యర్థి ఎలాంటి స్వలాభాలకు తావు లేకుండా కాలనీ డెవలప్మెంట్ కొరకు కృషి చేసే వారికి మొదట ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

# పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తోంది

- ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్ లను అనుమతించం
- నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి
- 25,26న జాతీయ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 24/అక్షరం న్యూస్: కార్మికుల హక్కులను కాలరాసేందుకు, భారత పారిశ్రామిక రంగాన్ని దేశ, విదేశీ పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించేందుకు దోపిడి శక్తులకు ఎదురు లేకుండా చేయడానికే కేంద్ర ప్రభుత్వం నూతనంగా 4లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని కార్మికసంఘాల నాయకులు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని శేషగిరిభవన్ లో కార్మిక నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం 29 కార్మిక చట్టాలను తొలగించి, 4 చట్ట స్వభావం లేని కోడ్లుగా మార్చడాన్ని సింగరేణి కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయన్నారు. కొత్త చట్టాలను రద్దు చేసి పాత 29 చట్టాలనే కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గతంలో కేంద్రం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కార్మిక సంఘాలన్నీ ధర్నాలు, ఆందోళనలు, సమ్మెలు చేసినా కేంద్రం పెడచెవిన పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల కోసమే కేంద్రం పనిచేస్తుందని ఆరోపించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ కోడ్ లను అనుమతించమని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల పక్ష యూనియన్ ల ఆధ్వర్యంలో ఈ నెల 25న అన్ని గనుల డిపార్టుమెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ఈ నెల 26 ఉదయంజిల్లా కలెక్టర్లకు మెమోరండాలు ఇవ్వడంఅదే రోజు సాయంత్రం సింగరేణి వ్యాప్తంగా అన్ని జీ ఎం కార్యాలయాల ముందు ధర్నా చేసే కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ నిరసన కార్యక్రమాలకు అన్ని సంఘాల కార్యకర్తలు, నాయకులు, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి, ఐ ఎన్ టి యూ సీ, సీ ఐ టీ యూ, టీ బీ జీ కే ఎస్ ముఖ్య నాయకులు సారయ్య,వంగ వెంకట్,రమణమూర్తి,వీరస్వామి,గట్టయ్య, ఎర్రగని కృష్ణయ్య,హుమాయూన్, సందబోయిన శ్రీనివాస్, నరసింహ రావు,పీతాంబరం, కాపు కృష్ణ, వెంకటేశ్వర్లు, హుమాయూన్, ఆల్బర్ట్, తుమ్మ శ్రీను, ఐలయ్య, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం

- .రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
- మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్–24 అక్షరం న్యూస్ మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి సౌజన్యంతో 850 కుట్టు మిషన్లతో మంథని ప్రాంతంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కొట్టు శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు.

కుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు 12 లక్షలతో స్కానింగ్ మిషన్, ఒక లక్షల 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్, లక్ష రూపాయలతో ఏర్పాటుచేసిన ఔట్ పేషెంట్ రూమ్, 5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్, లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్, 12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్, సీసీ కెమెరాలు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీధర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు
- మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పన
- 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీ
- ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్–24 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు. 2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు. పేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోనే మహిళలకు సారే అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని అన్నారు.యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ,లి గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు.

మహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు. సహజ మరణం పొందిన 79 మహిళల యొక్క 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, ప్రమాదవశాత్తు 10 మంది మహిళలు మరణిస్తే 10 లక్షల రూపాయల చోప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రేట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,లి ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ చిన్న, కుటీర పరిశ్రమల స్థాపనలో మహిళలు ముందు ఉండేలా చూస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అద్దెకు ఆర్టిసి బస్సులు , పెట్రోల్ బంక్ ఏర్పాటు , సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్,ఎంపిడిఓ,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 28 న గోదావరిఖని లక్ష్మీనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని లక్ష్మీనగర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, వైద్య నిపుణుడు భాస్కర్ మాడేకర్ నేతృత్వంలో ఉచిత కంటి శస్త్రచికిత్స శిబిరం ఈనెల 28న అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్లో నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షుడు ఏ కృష్ణమూర్తి కార్యదర్శి ఏ శంకర్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని అన్నారు.

కంటి చూపు తగ్గిన వారు, కంటి సమస్యలు ఉన్నవారు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకోవచ్చు. అవసరమైతే వారికి పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్స, తరువాతి చికిత్స, ఔషధాలు అందించబడతాయి. శస్త్రచికిత్స పొందే వారికి అవసరమైన నివేదికలు, పర్యవేక్షణ సేవలు కూడా ఉచితంగానే అందిస్తారు. శిబిరం నిర్వహణలో శివరాం రావు (అధ్యక్షులు), నార్ల ప్రసాద్ (ప్రాంతాధ్యక్షులు), కోదాటి ప్రవీణ్ , సతీష్ పాల్గొంటారు.

గోదావరిఖని పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

## పోక్సో కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ నవంబర్ 24/ అక్షరం న్యూస్: పోక్సో కేసులో నిందితుడికి ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 1,000 రూపాయల జరిమానాను విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్ జడ్జి, అదనపు ఇంచార్జి) ఎస్. సరిత సోమవారం తీర్పును వెలువరించారు. కేసు వివరాల ప్రకారం బూర్గంపాడు మండలం, సారపాక గాంధీనగర్ కు చెందిన మైనర్ అమ్మాయిపై అదే గ్రామానికి చెందిన కల్తీ వెంకటేశ్వర్లు అను వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడినట్లు విచారణాధికారిగా అప్పటి సబ్ డివిజన్ పోలీస్ అధికారి కేఆర్కే ప్రసాదరావు దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో మొత్తం 10 మంది సాక్షులను విచారించిన పిదప నిందితుడు కల్తీ వెంకటేశ్వర్లుపై నేరం రుజువు కాగా ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల మూడు నెలల సాధారణ కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు..ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పీవిడి లక్ష్మీ, కోర్టు నోడల్ అధికారి ఎస్సై డి.రాఘవయ్య, లైజన్ అధికారి ఎస్.వీరభద్రం, కోర్టు డ్యూటీ అధికారి మహమ్మద్ అక్రమ్ లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## శ్రీరామ్నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు కమిటీ నియామకం



కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 24 శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లో కాలనీ సంక్షేమ సంఘం గడువు ముగిసిన సందర్భంగా కొత్త సంక్షేమ సంఘం కమిటీ సభ్యులను ఎన్నుకొని ఎన్నికలు నిర్వహించడానికి అడక్ కమిటీ నిర్ణయించి సక్రమంగా ఎన్నికలు జరగడానికి ఎన్నికల నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా తెలిపారు. కమిటీ మెంబర్స్ ఎస్పీ కాసిం పీరా, వై లక్ష్మణరావు, పి యాదిరెడ్డి, బి సుమన్ కుమార్, వి శ్రీరాములు, పి ధనుంజయ్, పి వెంకట్, మాజీ అధ్యక్షులు బలరాం యాదవ్, శివకుమార్ సమక్షంలో నియమించడం జరిగినది ,ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీవాసుల లందరూ పై కమిటీకి ఎలక్షన్ సక్రమంగా నిర్వర్తించేందుకు వారికి సహకరించవలసినదిగా, వారు కానీ వారి తరుపున వ్యక్తులు గాని మీ వద్దకు వస్తే మీరు మీ వివరాలను తెలిపి ఓనర్ ఐడి కార్డు పొందవలసినదిగా కోరుతూ, ప్రధాన సమస్యలు గుర్తించి మౌలిక వసతులు కల్పించడానికి అందరం కృషి చేయాలని, కొత్తగా ఎన్నుకునే అభ్యర్థి ఎలాంటి స్వలాభాలకు తావు లేకుండా కాలనీ డెవలప్మెంట్ కొరకు కృషి చేసే వారికి మొదట ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## తిరుమల భక్తుల విశ్వాసం దెబ్బతీసిన వైకాపా

**ఆనాటి బోర్డు అకృత్యాలతో కల్తీలడ్డూ వ్యవహారం**

**ఎక్స్ వేదికగా వార్తను పోస్టో చేసని పవన్ కళ్యాణ్**

అమరావతి,నవంబరు 24 వైకాపా ప్రభుత్వంలో టిటిడిబోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో

కల్తీపై ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అప్పట్లో 20 కోట్ల కల్తీ లడ్డూలు విక్రయించారని ఆ వార్తలో పేర్కొన్నట్లు చెప్పారు. తిరుమల కేవలం ఆలయం కాదు.. మన భక్తికి మూలం. ఎంతో భక్తిభావంతో అక్కడికి వెళ్తాం. 2019-24 మధ్య రోజుకు 60వేల మంది చొప్పున దాదాపు 10.97 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్రపతి, ప్రధానితో పాటు రాజ్యాంగబద్ధమైన పదవులు చేపట్టినవారు, వివిధ రంగాల ప్రముఖులూ ఉన్నారు. వారందరి నమ్మకాన్ని గత పాలక మండలి వమ్ము చేసింది. మన విశ్వాసాల్ని విచ్ఛిన్నం చేసిందని పవన్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# మహిళలను గౌరవిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**•పేదమహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం**

**•అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి**

**•అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శంగా నిలిచింది కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**•పేద గ్రామీణ మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన ఎమ్మెల్యే**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి నవంబర్ 24 అక్షరం న్యూస్:

నిరుపేద మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణి పథకం ప్రసంశనీయం, గత ప్రభుత్వానికి భిన్నంగా నాణ్యమైన చీరలు అందించి పేదమహిళల సామాజిక గౌరవం పెంపొందే దిశగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల గ్రామీణ మహిళలకు ఎన్ కే నగర్ కమ్మ కల్యాణ వేదికలో ఇందిరమ్మ చీరలు అందించారు. సుజాతనగర్ మండల గ్రామీణ మహిళలకు మండలంలో రైతువేదికలో చీరలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు మోసే మహిళలను గౌరవిచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మహిళల విద్య, ఆరోగ్యం, ఉపాధి కల్పన వంటి అంశాలను ప్రభుత్వం ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధిలో కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుతున్నామని, ప్రతి పల్లె, బస్తీలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులైన రోడ్లు, విద్యుత్తు, త్రాగునీరు, డ్రైన్ల నిర్మాణాలు పూర్తిచేశామని, భారీ తరహా ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి చోటులేకుండా పారదర్శకంగా అమలుచేస్తున్నామని తెలిపారు. మునుపెన్నడూ లేనివిధంగా నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఆర్డీవో మధు, చుంచుపల్లి తహసీల్దార్ కృష్ణ, లక్ష్మిదేవిపల్లి తహసీల్దార్ శిరీష, నాయకులు వాసిరెడ్డి మురళి, సలిగంటి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ మండే హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ శాఖలోనీ డ్రైవర్లు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలీ





**•పోలీస్ వాహనాల డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు**

**•హెడ్ క్వార్టర్స్ నందు పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 24/అక్షరం న్యూస్: పోలీస్ శాఖలో పనిచేసే డ్రైవర్లు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలనీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని పోలీస్ వాహనాలను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు, డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి స్థితిలో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు. పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని , డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని ,అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వెల్లుల్లితో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో మీకు తెలుసా..?

మన ఇంట్లోని వంటిల్లే ఓ వైద్యశాల వంటిదే. ఇందులో ఎన్నో రకాల ఔషధాలు ఉంటాయని తెలిసినా.. కానీ వాటి గురించి పెద్దగా ఎవరికీ తెలియదు. మన ఆరోగ్యానికి మేలు చేసే ఔషధాల్లో వెల్లుల్లి సైతం ఒకటి. సాధారంగా వంటల్లో ఎక్కువగా రుచి కోసం వెల్లుల్లిని వాడుతుంటారు కానీ.. వీటిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మాత్రం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న గుండెజబ్బుల సమస్యను నియంత్రించడంలో సహాయపడే ఎన్నో ఔషధ గుణాలు వెల్లుల్లిలో ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు. వెల్లుల్లిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని పరిశోధనలు సైతం చెబుతున్నాయి. ముఖ్యంగా కొలెస్ట్రాల్, హైబీపీ వంటి గుండెజబ్బులకు కారణమయ్యే సమస్యలను నియంత్రించడంలో సమర్థవంతంగా ఉపయోగపడుతుంది.



వెల్లుల్లితో కలిగే ప్రయోజనాల గురించి ఆయుర్వేదమే కాకుండా వైద్యశాస్త్రం సైతం చెబుతున్నది. వెల్లుల్లిలో అనేక సమ్మేళనాలు, పోషకాలున్నాయి. వీటితో శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వెల్లుల్లిలో ఉండే సల్ఫర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. రోజు ఉదయం మూడు నాలుగు వెల్లుల్లి రెబ్బలని ఖాళీ కడుపుతో తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. వెల్లుల్లితో ఎలాంటి ప్రయోజనాలుంటాయో ఓసారి తెలుసుకుందాం..

**గుండెజబ్బుల ప్రమాదం తగ్గుతుంది**

గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి, తీవ్రమైన గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడే అనేక ఔషధ గుణాలు వెల్లుల్లిలో ఉన్నాయని అధ్యయనాలు గుర్తించాయి. పలు అధ్యయనాల్లో రక్తపోటును తగ్గించడంలో వెల్లుల్లి ఓ ముఖ్యమైన ఔషధమని తేలింది. వెల్లుల్లి సారం 24 వారాల వ్యవధిలో రక్తపోటును తగ్గించడంలో మెడిసిన్స్ మాదిరిగానే ప్రభావవంతంగా ఉంటుందని తేల్చారు.

**కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది..**

ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి రెబ్బల్ని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుందని పరిశోధకులు గుర్తించారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండెజబ్బులకు ప్రధాన కారణమని వైద్యులు పేర్కొంటున్నారు. వెల్లుల్లిని తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. ప్రస్తుతం వెల్లుల్లి ఆరోగ్యకరమైన కొవ్వుపై ఏమైనా ప్రభావం చూపుతుందా? అనే విషయంపై అధ్యయనాలు స్పష్టత ఇవ్వలేకపోయాయి.

**రోగ నిరోధకశక్తి..**

వెల్లుల్లిని తీసుకుంటే రోగనిరోధకశక్తిని పెంచడంలో సహాయపడుతుందని నిపుణులు తెలిపారు. జలుబు, ఫ్లూ వంటి వైరస్‌ల వల్ల వచ్చే వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుందని పేర్కొన్నారు. దగ్గు, జ్వరం, జలుబును అరికడుతుంది. నిత్యం రెండు వెల్లుల్లి రెబ్బలను తింటే ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. చాలాకాలంగా ఉన్న నాసికా, గొంతు ఇన్ఫెక్షన్లను సైతం నివారిస్తుంది. ముఖ్యంగా చిన్నపిల్లల్లో మంచి ఫలితాలుంటాయి.

# జ్వరం వచ్చిన వారు త్వరగా కోలుకోవాలంటే ఏయే ఆహారాలను తినాలి..? వేటిని తినకూడదు..?

సీజన్లు మారినప్పుడు చాలా మంది సహజంగానే దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యల బారిన పడుతుంటారు. వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా వర్షం బాగా పడే సమయంలో చాలా మందికి జ్వరాలు కూడా వస్తుంటాయి. ముఖ్యంగా ఇలాంటి సమయాల్లో దోమలు అధికంగా వృద్ధి చెందుతాయి. దీంతో అవి కుట్టడం వల్ల వివిధ రకాల జ్వరాలు వస్తాయి. మలేరియా, డెంగీతోపాటు ఇతర విష జ్వరాలు కూడా వస్తుంటాయి. అయితే జ్వరం వచ్చినవారు డాక్టర్లు ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అవసరం అయితే హాస్పిటల్‌లో ఉండి చికిత్స తీసుకోవాలి. ఇక జ్వరం వచ్చిన వారు ఆహారం విషయంలోనూ అనేక మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండాలి. అలాగే కొన్ని రకాల ఆహారాలను రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఆహారం విషయంలో జాగ్రత్తలను పాటిస్తే జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఆరోగ్యంగా ఉంటారు.



**డీహైడ్రేషన్ బారిన పడకుండా..**

జ్వరం వచ్చినవారు డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శరీరంలోని నీరు త్వరగా బయటకు వెళ్లిపోతుంది. ద్రవాలు త్వరగా తగ్గిపోతాయి. కనుక జ్వరం ఉన్నవారు నీళ్లను అధిక మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీని వల్ల ద్రవాలు సమతుల్యం అవడంతోపాటు శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉంటుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఇలాంటి సమయంలో కూల్ డ్రింక్స్, టీ, కాఫీ, మద్యం వంటి వాటిని తీసుకోకూడదు. ఇవి డీహైడ్రేషన్‌ను కలగజేస్తాయి. కనుక వీటికి దూరంగా ఉండాలి. నీళ్లను అధికంగా తాగాల్సి ఉంటుంది. నీళ్లను తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోతాయి. దీంతో జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఇక జ్వరం ఉన్నవారు నారింజ పండ్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో జ్వరం తగ్గిపోతుంది. మన శరీరంపై బ్యాక్టీరియా, వైరస్‌ల ప్రభావం తగ్గుతుంది. దీని వల్ల వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. యాక్టివ్‌గా మారుతారు.

**ప్రోటీన్లు..**

ఇక జ్వరం ఉన్నవారు చాలా నీరసంగా ఉంటారు. శరీరంలో శక్తి లేనట్లు అనిపిస్తుంది. అలసటగా కూడా ఉంటుంది. అలాంటి వారు ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది. ప్రోటీన్ల వల్ల శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. నీరసం తగ్గిపోతుంది. ఇక ఇందుకు గాను పాలను తాగవచ్చు. అలాగే పప్పు దినుసులు, బీన్స్, బాదంపప్పు, వాల్ నట్స్, పిస్తా, జీడిపప్పు, పెరుగు వంటి వాటిని తీసుకుంటే మేలు జరుగుతుంది. అలాగే జ్వరం ఉన్నవారు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే ఆహారాలను తీసుకుంటే మేలు జరుగుతుంది. ఇవి గుమ్మడి విత్తనాలు, అవిసె గింజలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవకాడోలలో ఉంటాయి. కనుక వీటిని తింటుంటే ఫలితం ఉంటుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకోవచ్చు.

**వీటిని తినకూడదు..**

జ్వరం ఉన్నవారు వేపుళ్లు, కారం, మసాలాలు, కొవ్వులు ఉండే ఆహారాలను తినకూడదు. తాజా పండ్లు, కూరగాయలను తినాలి. వీలైనంత వరకు ద్రవాహారం తీసుకోవాలి. వెజిటబుల్ సూప్ తాగితే మంచిది. స్వీట్ కార్న్, టమాటా వంటి వాటితో సూప్‌లను తయారు చేసి తాగాలి. యాపిల్ పండ్లను తింటుండాలి. జ్వరం ఉన్నవారికి ఇవి కూడా మేలు చేస్తాయి. జ్వరం వచ్చినవారు తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తీసుకోవాలి. పలుచని మజ్జిగను తాగాలి. దీని వల్ల శరీరానికి ప్రో బయోటిక్స్ లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జ్వరం త్వరగా తగ్గేలా చేస్తాయి. ఇలా ఆహారం విషయంలో పలు మార్పులు చేసుకుంటే జ్వరం వచ్చిన వారు త్వరగా కోలుకుంటారు. మళ్లీ యాక్టివ్‌గా మారి ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు సైతం పెరుగుతాయి.

## చలికాలంలో రోజూ బెల్లంను తినడం మరిచిపోకండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..

బెల్లంను మనం తరచూ అనేక వంటకాల తయారీలో ఉపయోగిస్తాం. బెల్లంతో తీపి వంటకాలను ఎక్కువగా చేస్తుంటారు. ప్రపంచవ్యాప్తంగా అధిక శాతం మంది ఉపయోగించే ఆహార పదార్థాల్లో బెల్లం కూడా ఒకటి. ఆసియా దేశాలకు చెందిన వారు బెల్లాన్ని ఎక్కువగా తింటారు. అయితే ఆయుర్వేద ప్రకారం బెల్లం మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. బెల్లాన్ని తినడం వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. అయితే చలికాలంలో రోజూ కచ్చితంగా చిన్న బెల్లం ముక్కను తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. రోజూ మధ్యాహ్నం లేదా రాత్రి పూట భోజనం చేసిన తరువాత చిన్న బెల్లం ముక్కను తినాలని వారు సూచిస్తున్నారు. దీని వల్ల అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని, చలికాలంలో మనకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు.



**శరీరాన్ని వెచ్చగా ఉంచేందుకు..**

ఆయుర్వేద ప్రకారం బెల్లం మన శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. దీనికి వేడి చేసే గుణం ఉంటుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను పెంచుతుంది. కనుక చల్లని వాతావరణంలో లేదా చలికాలంలో బెల్లాన్ని తింటుంటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. ఇక బెల్లం భిన్నమైన స్వరూపాన్ని కలిగి ఉంటుంది. ఇది చక్కెరతో పోలిస్తే పోషకాలను అధికంగా కలిగి ఉంటుంది. బెల్లంలో సంక్లిష్టమైన పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి నెమ్మదిగా జీర్ణం అవుతాయి. శరీరానికి నిరంతరం శక్తిని అందిస్తాయి. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. చలికాలంలో సహజంగానే ఉండే బద్దకం నుంచి బయట పడవచ్చు. యాక్టివ్‌గా పనిచేయగులుగుతారు.

## నెలసరి సమయంలో విపరీతమైన నొప్పులు ఉండే మహిళలు.. ఈ చిట్కాలను పాటిస్తే ఫలితం ఉంటుంది..!



నెలసరి సమయంలో మహిళలకు ఉండే నొప్పులు, వారు పడే బాధ వర్ణనాతీతం. కొందరు మహిళలకు హార్మోన్ల సమస్యలు ఉన్నా ఇలాగే జరుగుతుంది. అలాగే పీఎంఎస్ దశలో ఉన్నవారికి కూడా తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు సహజమే అయినప్పటికీ కొందరికి ఈ నొప్పులు మరీ తీవ్రంగా ఉంటాయి. అవి వారిని తరచూ ఇబ్బందులకు గురి చేస్తూనే ఉంటాయి. దీంతో చెప్పలేని నొప్పి, బాధ ఉంటాయి. ఈ క్రమంలో వారు ఏ పనిచేయకపోతుంటారు. అలాగే ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి. దీనికి తోడు అలాంటి మహిళల్లో కొందరికి జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. జీర్ణ సమస్యలు వస్తాయి. ఇలా ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా 90 శాతం మంది మహిళలు ఏదో ఒక సమయంలో ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంటారని గణాంకాలు చెబుతున్నాయి. అయితే ఈ నొప్పులకు గాను ఇంగ్లిష్ మెడిసిన్‌ను వాడాల్సిన పనిలేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తుంటే ఈ సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.


**కిస్మిస్‌లు, అరటి పండ్లు..**

నెలసరి సమయంలో తీవ్రమైన నొప్పులు ఉండే వారు రాత్రి పూట నీటిలో గుప్పెడు కిస్మిస్‌లను, కొద్దిగా కుంకుమ పువ్వును వేసి నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయాన్నే ఆ నీళ్లను తాగి అనంతరం అందులో నానిన ఆ పదార్థాలను తినాల్సి ఉంటుంది. ఇలా చేస్తుండడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ చిట్కాను రోజూ పాటిస్తుంటే నెలసరి సమయంలో వచ్చే నొప్పులను చాలా వరకు తగ్గించుకోవచ్చు. మహిళలకు ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు ఉండవు. ఈ చిట్కాను పాటించడం వల్ల ఒత్తిడి, ఆందోళన సైతం తగ్గుతాయి. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. ఇక మహిళలు నెలసరి సమయంలో అరటి పండ్లను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. దీని వల్ల అనేక సమస్యలను తగ్గించుకోవచ్చు. అరటి పండ్లలో ఉండే విటమిన్ బి6, పొటాషియం నొప్పులను తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ఈ పండ్లను తినడం వల్ల గ్యాస్ తగ్గుతుంది. జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**చిరు ధాన్యాలు..**

మహిళలు చిరు ధాన్యాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. కొర్రలు, అరికెలు, సామలు, ఊదలు, రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరుధాన్యాలను రోజూ తింటుండాలి. వీటిల్లో ఉండే ఫైబర్ అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే ఈ ధాన్యాల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల స్త్రీలకు రుతు సమయంలో ఉండే నొప్పులు తగ్గిపోతాయి. అలాగే హార్మోన్ల సమస్యలు తగ్గుతాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు, యాక్టివ్‌గా ఉంటారు. కనుక మహిళలు రోజూ చిరు ధాన్యాలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే మహిళలు రోజుకు ఒక టీస్పూన్ చొప్పున నెయ్యిని తింటుండాలి. దీని వల్ల కూడా నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. నెయ్యిని తినడం వల్ల చర్మం పగలకుండా సురక్షితంగా ఉంటుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటుంటే మహిళలు తమకు నెలసరి సమయంలో వచ్చే నొప్పులను చాలా వరకు తగ్గించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

## గ్రీన్ టీ లేదా బ్లాక్ టీ.. ఎందులో ఎక్కువ పోషకాలు ఉంటాయి.. దేన్ని తాగితే మనకు మేలు జరుగుతుంది..?



ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ గ్రీన్ టీ తాగాలని వైద్యులు చెబుతుంటారు. అలాగే బ్లాక్ టీని కూడా తాగాలని సూచిస్తుంటారు. గ్రీన్ టీ, బ్లాక్ టీని వేర్వేరుగా తయారు చేస్తారు. వీటి తయారీకి ఉపయోగించే టీ ఆకులు కూడా వేరేగా ఉంటాయి. అయితే కొందరు గ్రీన్ టీని తాగమని చెబితే, కొందరు బ్లాక్ టీ మంచిదని అంటారు. మరి వాస్తవానికి ఈ రెండు టీలలో దేన్ని తాగాల్సి ఉంటుంది..? ఏ టీలో ఎక్కువ పోషకాలు ఉంటాయి..? ఏ టీని రోజూ తాగితే మనం ఆరోగ్యంగా ఉండవచ్చు..? అని చాలా మందికి సందేహాలు కలుగుతుంటాయి. వీటికి వైద్యులు సమాధానాలు చెబుతున్నారు. గ్రీన్ టీ, బ్లాక్ టీ రెండింటికి సంబంధించి తేయాకులను కూడా అనే మొక్క నుంచి సేకరిస్తారు. కానీ ఈ ఆకులను వేర్వేరుగా ప్రాసెస్ చేస్తారు. దీంతో గ్రీన్ టీ, సాధారణ టీ రెడీ అవుతాయి. గ్రీన్ టీ గా తయారు అయ్యే ఆకులు కాస్త తక్కువ ప్రాసెస్ చేయబడతాయి. సాధారణ టీ గా మారే ఆకులను ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు. వీటిని పొడిగా మారుస్తారు. అనంతరం దీంతో బ్లాక్ టీ తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

**తయారీ వేర్వేరు..**

ఆకులను ఉడికించగా తయారు అయ్యే ఆకులను గ్రీన్ టీ ఆకులుగా వ్యవహరిస్తారు. కానీ ఆకులను పొడి చేసి పులియ బెట్టడం ద్వారా సాధారణ టీ పొడిని తయారు చేస్తారు. కనుక గ్రీన్ టీ, సాధారణ టీ తయారీ వేరుగా ఉంటుంది. అయితే ఈ రెండు టీలు మనకు దాదాపుగా ఒకేలాంటి లాభాలను అందిస్తాయి. కానీ పోషకాలు మాత్రం భిన్నంగా ఉంటాయి. ఈ రెండు టీలలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గ్రీన్ టీలో కాటెకిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అలాగే బ్లాక్ టీలో థియా ఫ్లేవిన్స్, థియారుబిజిన్స్ అని పిలవబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి భిన్న రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని సేవించడం వల్ల కెఫీన్ చాలా తక్కువగా లభిస్తుంది. కానీ బ్లాక్ టీలో కెఫీన్ అధికంగా ఉంటుంది. గ్రీన్ టీ కాస్త చేదుగా, వగరుగా ఉంటే, బ్లాక్ టీ పులిసిన రుచిని కలిగి ఉంటుంది.

**క్యాన్సర్లు రాకుండా..**

గ్రీన్ టీని సేవించడం వల్ల మనకు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు లభిస్తాయి. ముఖ్యంగా గ్రీన్ టీని తాగితే ఈజీసీజీ అనే సమ్మేళనం లభిస్తుంది. ఇది చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. మన శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించి వాపులను తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల బ్రెస్ట్, ప్రోస్టేట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా నివారించవచ్చు.

# అంతర్గాం నుండి 60 మంది
# నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీలో చేరిక

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండల పరిధిలోని టిటిఎస్ అంతర్గాం గ్రామం నుండి బి.ఆర్.ఎస్ బి.జె.పి పార్టీల నుండి సుమారు 60 మంది నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వీరికి స్వాగతం పలికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పారు పార్టీలో చేరిన వారిలో పెంటకోట ఆనంద్ తోటాడిదన అంగదాల రాజయ్య గొల్లూరి నరేష్ బోకం రాజు కడిదేసి వినయ్ ఎం రాజేష్ దంబాల శ్యాం వై కాళిదాస్ ఎం మణి ఎర్రమ శెట్టి లక్ష్మి కడియాల పద్మ కురువాడ శైలజ ఆవుల సువర్ణ ఎం రాణి గౌశ్య వేగంతో పాటు సుమారు 100 మంది నాయకులు మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు





తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమాన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిట్ల శంకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల నాగరాజు మరియు అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబంతో కలసి పనిచేసేందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి సాధర స్వాగతం పలుకుతూ ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా రామగుండం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా అనేకమైన శాఖలతో సమన్వయం చేసుకొని ఈ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతున్న తరుణంలో మీ చేరిక కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుందని అన్నారు ఈ ప్రాంత అభివృద్ధి గేయంగా వందల కోట్ల నిధులతోని అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అగ్రభాగాన ఈ ప్రాంతాన్ని నిలబెట్టే మహోత్తరమైన బాధ్యతను ఈ ప్రాంత ప్రజలు నియోజకవర్గ ప్రజలు నాకు ఇచ్చినందుకు వారి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలబెట్టే విధంగా తన ప్రస్థానం ఉంటుందని అన్నారు అనంతరం అంతర్గాం మండలం నుండి పార్టీలో చేరిన నాయకులు మహిళా నాయకురాలు అంతర్గాం మండల పార్టీ నాయకులు ఇటీవల నుతనంగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని ఘనంగా సన్మానించారు.



## ఎన్టిపిసి మాజీ ఉద్యోగుల సంఘంలో చేరిన మాజీ ఉద్యోగులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

శ్రీనిధి అపార్ట్మెంట్ ఎన్టిపిసి కృష్ణనగర్ ఆవరణలో ఎన్టిపిసి రామగుండం రిటైర్మెంట్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కృష్ణనగర్ నివాసులు రేవా మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహణపై చర్చించారు.ఈ కార్యక్రమానికి కొమ్ము గోపాల్, ఎంఎల్వి ప్రసాద్ రావు ముస్త్యాల ప్రభాకర్ అధ్యక్షత వహించారు. ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న గెట్ టుగెదర్ కార్యక్రమం, స్థానిక సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.సమావేశంలో డాక్టర్ దుర్గం నర్సయ్య (సీనియర్ వైస్ ప్రెసిడెంట్), తిరుమల సురేందర్, దేవ లాలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రేవా అధ్యక్షుడు రాంకిషన్, కార్యదర్శి శ్రీపతిరావు, రేవా వైస్ ప్రెసిడెంట్ మంగళంపల్లి రాంనారాయణ, బండారి కనకయ్య కు మాజీ ఉద్యోగులు శాలువాలతో సన్మానం చేశారు.

## త్రీడి ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకి జేఎన్టీయూహెచ్ యంగ్ అచీవర్ అవార్డు

- డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబు, కే కేశవరావు లు ప్రత్యేక అభినందనలు తెలిపారు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్:

జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ స్థాపించబడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనివర్సిటీలో డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు , ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. యూనివర్సిటీలో జరిగిన స్థానాలకు ఎదిగిన 19 మంది పూర్వ విద్యార్థులకు యంగ్ అచీవర్ అవార్డుని ప్రధానం చేశారు. జె ఎన్ టి యు పూర్వ విద్యార్థుల్లో ఒకరైన త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకి ప్రధానం చేశారు. జేఎన్టీయూ కొండగట్టు నుంచి నుంచి అవార్డుని గెలుచుకున్నది ఒక్కడే అవడం గర్వంగా ఉంది అన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు,ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి జేఎన్టీయూ వీసీ , రెక్టార్ , రిజిస్ట్రార్ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ప్రభుత్వం పెద్దలు కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ చూసి, త్రీడీ పిల్లర్ పైన ఉత్సాహంగా నిల్చుని ఫోటోలు దిగి, ఎంతగానో ప్రశంసించారు.

## గోదావరిఖని ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించిన నూతన డీసీపీ




జ్యోతినగర్ ఎన్టీపీసీ నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతా, నేరా నియంత్రణ చర్యలు, ప్రజలతో పోలీసింగ్ పనితీరు, ప్రజా సేవల అమలు విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నూతనంగా నియమితులైన డీసీపీ గారు ఈ రోజు ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. సబ్ డివిజన్ పరిధి స్టేషన్ ల వారీగా నేర గణాంకాలు, భద్రత చర్యలు, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు.

## ఉమా మురళి నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ కార్యకర్తలు



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-

మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ఉమా మురళి నాయక్ కి శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం విలేజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెర శాల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్,బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న,సొస కండ్లసుభాష్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్,ఉల్లి వెంకటేశ్వర్లు,జిలకర బాబు, తదితరులు పాల్గొని జిల్లా అధ్యక్షురాలికి శుభాకాంక్షలు చెప్పారు.

## ఒక అడుగు గాంధీతో పాదయాత్రలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అఖిలభారత సర్వ సేవా సంఘం వార్ధా సేవాగ్రం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నుండి కాశి పుణ్యస్థలం వారణాసి రాజఘాట్ నుండి నవంబర్ 26 భారత రాజ్యాంగ అవతరణదినోత్సవం వరకుజరుగుతున్న పాదయాత్రలో తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్ట్. రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు తో పాటుగా యువకులు కె. శ్రీనివాస్,పి.రఘు, ఏం.సుధాకర్,జి కుమార్,ఎన్. రాము,. ఎం.రవి.ఈ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మహాత్మా గాంధీ సిద్ధాంతాలు మహాత్మా గాంధీ చెప్పినటువంటి విధివిధానాలు ప్రపంచానికి తలమానికమై ఎన్నో దేశాలు వారి యొక్క సందేశాలను వారు చెప్పిన విధి విధానాలను అమలు చేస్తుంటే భారతదేశంలో మాత్రం వారి చిత్రపటానికి పూలమాలలు వేయడమే తప్ప చెప్పిన విధివిధానాలను ఎక్కడ కూడా అమలు చేయడం లేదు .అదే విధంగా బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలన కొనసాగిస్తామంటున్న ప్రభుత్వాలు అటు రాజ్యాంగాన్ని, గాంధీ సిద్ధాంతాలను పక్కనపెట్టి వారి సిద్ధాంతాలను ఆయా పార్టీలు అమలు చేయడం జరుగుతున్నది. కావున ఈ దేశంలో 75 సంవత్సరాల స్వాతంత్రం ఇంకా పేదరిక నిర్మూలన కాలేదు, ఉగ్రవాదం ,ఉన్మాదం, అరాచకత్వం ,స్త్రీల పైన అత్యాచారాలు ,భ్రూణ హత్యలు ,లింగ వివక్షతలు, నిరుద్యోగం, ఎన్నో సమస్యలు ఈ దేశ ప్రజలను వెంటాడుతూ పేదలను ఇంకా పేదవారు గానే తయారు చేస్తున్నటువంటి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ శాంతియుత పద్ధతిలో మహాత్మా గాంధీ ఆశయాలను తిరిగి అమలు చేయాలని ఏదైతే భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులు, నియమ నిబంధనలు వారికి ఏవైతే ఉన్నావో వాటిని ఇప్పటికైనా అమలు చేయాలని ఈ యొక్క పాదయాత్ర కొనసాగుతూ ఉత్తరప్రదేశ్ , మధ్యప్రదేశ్, రాజస్తాన్, హర్యానా మీదుగా డిల్లీ లో ప్రవేశించిమహాత్ముని సమాధి న్యూఢిల్లీ రాజ్ ఘాట్ కు చేరుకొని గాంధీ సమాధి వద్ద సర్వధర్మ ప్రార్థన నిర్వహించి అనంతరం అంబేద్కర్ కు నివాళులు అర్పించి రాజ్యాంగ అవతరణ దినోత్సవం నిర్వహించి 26న , జంతువులు మంత్రులు ప్రజల కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో అతిథులు ప్రసంగించిన తరువాత




ఒక మెమోరాండం భారత ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సహకరించిన వివిధ వివిధ క ళా శా ల ల , పా ం శా ల ల కరస్పాండెంట్స్ కి ప్రధానోపాధ్యాయులకు ప్రిన్సిపల్స్ కి మా యొక్క వందనములు ధన్యవాదములు తెలిపారు.

## గీతన్నల రణభేరి

- పోస్టర్ ఆవిష్కరణ. వేలాదిమంది గీత కార్మికులు తరలిరావాలని
- కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-కల్లుగీత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా నవంబర్ 28వ తేదీన సూర్యాపేటలో భారీ ప్రదర్శన,బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనికి రాష్ట్ర నలుమూలల నుండి గీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని కల్లుగీత కార్మిక

సంఘం మండలం అధ్యక్షులు బబ్బురు ఉప్పలయ్య పిలుపునిచ్చారు. కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలో గౌడ సంఘం కమిటీ హాల్ లో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ సభ అనంతరం 29,30 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభలో రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

1957లో రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడ్డ సంఘం కల్లుగీత కార్మిక సంఘం. ఈ 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించాం.సొసైటీలు, టిఎఫ్ టి లు, పెన్షన్, ఎక్స్గ్రేషియా లాంటి కొన్ని హక్కులు సాధించుకున్నాము. మరెన్నో సాధించుకోవాల్సి ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తి గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టింపే లేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా పెట్టలేదు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. అధికారులకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ జాప్యం లేకుండా కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని, ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తామన్నారు. ఈకార్యక్రమంలో గంధం సంతోష్, గంధసిరి వెంకన్న, స్వామి, యాకంభ్రం,బబ్బురు వెంకటమల్లు,మోడెమ్ రాజు, కామగోని సారయ్య, సాంబయ్య,గంగాపురపు వెంకన్న,విజేందర్,గంధం శ్రీను, వెంకటేశ్వర్లు మారగని, యాకంభ్రం,బబ్బురు వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

- **29న అన్ని వామపక్ష అఖిల పక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన**



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మావోయిస్టుల తో సంభందాలు ఉన్నాయని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి ఢిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. సోమవారం

గోదావరిఖనిలోని సెరి ఫంక్షన్ హాల్ లో ఆపరేషన్ కాదని వెంటనే నిలిపివేయడంతో పాటు బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ చర్చి న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ అన్ని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని ఆయన విమర్శించారు. ఛత్తీస్గఢ్ లో కర్రె గుట్ట లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాశారని, అదేవిధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఐనా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని 2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఆయన ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని ఢిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఆపరేషన్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 29 నాడు గోదావరిఖనిలో అన్ని వామపక్ష పార్టీలు అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీని విజయవంతం చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులు కె. విశ్వనాథ్, ఈ. నరేష్, వేల్పుల కుమారస్వామి, మదన కుమారస్వామి, ఏలేశ్వరం వెంకటేష్, గౌతం గోవర్ధన్,కె.కనకరాజ్, భిక్షపతి ,మర్కాపూరి సూర్య, శనిగరపు చంద్రశేఖర్, ముడిమడుగుల మల్లన్న, రేణుకుంట్ల ప్రీతం, వై. లెనిన్,రాజేశం, దుర్గయ్య, నరసయ్య, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువకులు ముందుండాలి

- **తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేసిన జనసేనాని చిట్టె నరేష్.**



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-
?సమాజ సేవలో భాగంగా విద్యార్థుల మధ్యలో పుట్టిన రోజును జరుపుకోవాలనే గొప్ప సంకల్పంతో అర్పనపల్లి జనసేన పార్టీ అధ్యక్షులు జనసేనాని చిట్టే నరేష్ తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.తాను చదివిన అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య తన జన్మదినాన్ని జరుపుకొని, ఆ పాఠశాల విద్యార్థులందరికి వాటర్ బాటిళ్లను అందచేశారు.?ఈ యొక్క కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తమతో పరిశుభ్రమైన నీటిని తీసుకెళ్లడం ఎంత ముఖ్యమో గుర్తించి చిట్టె నరేష్ తన పుట్టినరోజు సందర్భంగా 100 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిళ్లను అందించడం జరిగింది.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ "విద్యార్థుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఇంతటి విలువైన బహుమతిని అందించిన నరేష్ కి పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామనీ తెలిపారు. అలాగే వారు ఇలాంటి సేవా కార్యక్రమాలు రానున్న రోజులలో మరిన్ని చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు.

?ఈ సందర్భంగా జనసేనాని చిట్టె నరేష్ గారు మాట్లాడుతూ నా పుట్టినరోజు సంతోషాన్ని ఈ చిన్నారులతో పంచుకోవడం నాకు చాలా సంతృప్తిని ఇచ్చిందనీ, పిల్లల ఆరోగ్యం,వారి విద్యాభ్యాసానికి సాయం చేయడం కంటే గొప్ప బహుమతి మరొకటి లేదనీ వారు పేర్కొన్నారు.నరేష్ జన్మదిన సందర్భంగా వాటర్ బాటల్స్ అందించినందుకు పిల్లలు సంతోషంతో ఆనంధించి వారికీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం. చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు,యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తధానంతరం జనసేనాని నరేష్ చూపిన సామాజిక బాధ్యతను, ఉదారతను గ్రామ ప్రజలు అభినందించారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-
కల్వల గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మనం ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణము రేషన్ కార్డులు మరియు మహిళలకు అన్ని ఒకే రకమైనటువంటి చీరలు కులమతాలకు అతీతంగా ఉండాలని మహిళలందరికీ ఒకే రకమైన చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అథార్టీ మెంబర్ రావుల మురళి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ బండారు నరేందర్,బొడ్డు బిక్షం,కుమ్మల జయేందర్,బొగ్గుల చంద్రం, మరియు గ్రామ సంఘ అధ్యక్షురాలు మాందాటి కళావతి,జల్లె రజిత,మూల లావణ్య, లింగాల కవిత, బోగోజు శిరీష,పూణ పద్మ, మహిళ డాక్టర్ గ్రూప్ సభ్యులు ప్రమీల,కొమ్మల,పద్మ,గండి శ్రీదేవి సభ్యురాలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్:
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సోమవారం పెద్దపెల్లి జిల్లాలో లోని స్వరూప్ గార్డెన్ లో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, ఎమ్మెల్యేలు విజయ రామారావు, మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కీ వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమ కారుల సంఘం నాయకులు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు దానికి మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది అంచలంచలుగా ఆరు గ్యారంటీలను, ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకార్ల పొరం రాష్ట్ర మైహిళ భాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ సమస్యలు పరిష్కరించండి

- **విద్యార్థుల సమస్యలను పరిష్కరించని జీసిడిఓ, ఎస్ఓ లపై విచారణ చేపట్టండి**
- **డిఎస్ఏ ఆధ్వర్యంలోస్థానిక ఏంఎల్ఏ మురళి నాయక్ కి వినతిపత్రంఅందచేత**



మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-
డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కల్వల మోడల్ స్కూల్ అలాగే దాని హాస్టల్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని స్థానిక మహబూబాబాద్ శాసనసభ్యులు మురళీ నాయక్ కి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఎ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ దాదాపు యాభై మంది విద్యార్థినిలు ఉన్న హాస్టల్లో గత కొన్ని సంవత్సరాల నుండి వారికీ నాణ్యమైన భోజనం అందించడం లేదనీ, అలాగే వారికీ రక్షణ పరమైన సమస్యలు ఉన్నాయనీ, గతంలో స్థానిక ఏంఎల్ఏగా మీరు, జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను హెచ్చరించిన, స్థానిక మండల అధికారులు, రాజకీయ నాయకులకు విద్యార్థులు, విద్యార్థి సంఘంగా మేము వారి దృష్టికి తీసుకువచ్చిన ఆయా హాస్టల్లో పరిస్థితులు మెరుగుపడలేదనీ, వెంటనే తమరు విద్యార్థుల ఆరోగ్యం, రక్షణను దృష్టిలో పెట్టుకుని పౌష్టికమైన ఆహారం, స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం ఎత్తు పెంచి, చుట్టూ ఎత్తయిన గోడ నిర్మాణం చేపట్టి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, రాత్రి సమయాలలో సెక్యూరిటీనీ బలోపేతం చేయాలనీ, అలాగే పాఠశాలకు గతంలో మీరు శంకుస్థాపన చేసిన వంటగది, డైనింగ్ హాల్ నిర్మాణాలను త్వరితగతిన నిర్మాణం చేపట్టి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అలాగే స్కూల్ లో నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపట్టాలని, విద్యార్థుల నాణ్యమైన డిమాండ్లను ఎన్ని సార్లు మొర పెట్టుకున్న నెరవేర్చని జీసిడిఓ, ఎస్ఓలపై విచారణ చేపట్టి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర నాయకులు భువన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మురళి నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్



మహబూబాబాద్ /కేసముద్రం/నవంబర్ 24/అక్షరం న్యూస్ :-
ఇటీవలే నూతనంగా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమితులైన డాక్టర్ భూక్యా ఉమా మురళి నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ యాదవ్.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిలు జిలుగుల భాస్కర్ యాదవ్,తోట అఖిల్ పటేల్,యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు కోదండ పాణి,కాత్రేవుల హరి కృష్ణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లేపెల్లి మహేందర్, ఉపాధ్యక్షుడు ఎండీ సమీర్,యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా అరుణ్,పాల ముకేష్,బానోత్ అభిషేక్,తదితరులు ఉన్నారు.

## రెండు కోట్లతో రాజీవ్ గాంధీ మహిళా భవన్ శంకుస్థాపన... 8000 మందికి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పాలకూర్తి మండల కేంద్రంలోని బసంత్‌నగర్ జీడీనగర్ జి ఎం గార్డెన్స్‌లో సోమవారం రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న రాజీవ్ గాంధీ మహిళా భవన్ కు రామగుండం ఎమ్మెల్యే మొఖం సింగ్ శంకుస్థాపన చేశారు . అనంతరం 797 మహిళా సంఘాలకు చెందిన 8,220 మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మరియు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, తెలంగాణలో ప్రతి మహిళను 'మన ఆడబిడ్డ'గా భావించి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.

గత ప్రభుత్వం నాసిరకం చీరలు ఇచ్చి మహిళలను మోసం చేసిందని విమర్శిస్తూ, కాంగ్రెస్ సర్కార్ మాత్రం నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలను గౌరవ సూచకంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల కోసం వడ్డీ లేని రుణాలు, పాడి పరిశ్రమలు, శిక్షణా కేంద్రాలు, షాపులు, బస్సులు, పెట్రోల్ బంకులు వంటి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పథకాలు తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. చీరల పంపిణీ కలెక్టర్ పర్యవేక్షణలో ప్రతి మహిళకు చేరుతుందని భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు .



# వ్యవసాయ భూములు మాత్రమే తీసుకుంటామంటే ఊకునేది లేదు

- రామయ్యపల్లి గ్రామాన్ని కూడా సింగరేణి సేకరించాలి
- సింగరేణి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం
- జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష కి వినతిపత్రం అందజేత
- మాజీ ఎంపీపీ అరెల్లిదేవక్క కొమురయ్యగౌడ్



రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 24 అక్షరం న్యూస్:

సింగరేణి ఓసీపీ టూ విస్తరణ కోసం సింగరేణి యాజమాన్యం రాజాపూర్ గ్రామంతోపాటు 444 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రతిపాధిస్తున్నట్టు సింగరేణి జీఎం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి ఓసీపీ టూ విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట, రాజాపూర్ గ్రామాల పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమిని గతంలో సింగరేణి అధికారులు స్వాదీనం చేసుకున్నారు. దీనిపై రెండు గ్రామాల రైతులు కోర్టుకు వెళ్లగా ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వడం జరిగింది. తదురపరి 88 ఎకరాలను మాత్రమే తీసుకున్న సింగరేణి అధికారులు.. ఇప్పుడు మరోసారి కుట్రపూరితంగా రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటామని చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుంటామని చెప్తున్న సింగరేణి అధికారులు.. రామయ్యపల్లి గ్రామాన్ని తీసుకోకుండా కేవలం రామయ్యపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను మాత్రమే తీసుకోవడం వల్ల గ్రామస్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దంపేట, మంగళ్ పల్లి, వకీల్ పల్లి గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులను కండ్లారా చూసిన మేము ఎట్టిపరిస్థితిలో అటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్దంగా లేమని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మా వ్యవసాయ భూమలు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవడమో.. లేదంటే మా గ్రామాన్ని సైతం తీసుకుని గ్రామస్థులకు తగు రీతిలో న్యాయం చేయడమో ఏదో ఒకటి చేసే విధంగా అడుగులు వేయాలని హితవు పలికారు. అలా చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటించి సింగరేణి విస్తరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలు మా ఊరి ప్రజలకు కొత్త కాదని, గతంలో దొరలను సైతం ఉరికించిన చరిత్ర గ్రామానికి ఉందనే విషయాన్ని సింగరేణి అధికారులు గమనంలోకి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య, పూద్దరి శ్రీనివాస్, పోనంపెల్లి రవి,హై కోర్టు అడ్వకేట్, మడిపల్లి వెంకటేశం,అరెల్లి మహేందర్ గౌడ్, దాడి శ్రావణ్, అభిలాష్ పీ. ఆర్, ఫౌండేషన్ న్.జి.వో. ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న నవీన్ పోలిశెట్టి?




యంగ్ హీరో నవీన్ పోలిశెట్టి, మీనాక్షీ చౌదరి జంటగా మారి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం అనగనగా ఒక రాజు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్య దేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్ అంతా మంచి ఆదరణను అందుకున్నాయి. ఎన్నో ఏళ్లగా ఈ సినిమా రిలీజ్ కోసం ఎదురుచూస్తూ ఉంది. ఎట్టకేలకు వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రాజుగారు దిగుతున్నారు అంటూ మేకర్స్ ప్రకటించారు. దీంతో అందరూ ఈ సినిమా కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఈ మధ్యనే నవీన్ పోలిశెట్టి ప్రమోషన్స్ తో అదరగొట్టాడు. అయితే అది కూడా మూడునాళ్ళ ముచ్చటగా మారిపోయింది. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సంక్రాంతి బరిలో కూడా రాజుగారు రావడం లేదని తెలుస్తోంది. చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు, ప్రభాస్ ది రాజా సాబ్, రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి, విజయ్ జన నాయగన్, శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి లైన్ లో ఉన్నాయి. ఇక ఇన్ని సినిమాలతో పోటీ తట్టుకోలేక రాజుగారు డ్రాప్ అయ్యారని, సంక్రాంతి రేసు నుంచి నవీన్ తప్పుకున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రమోషన్స్ కూడా మధ్యలోనే ఆపేశారని సమాచారం. త్వరలోనే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా తెలపనున్నారట. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

# మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

- ప్రతీ పని, ప్రతీ పథకానికి మహిళల పేరు మీదనే అమలు
- కోటి మంది మహిళలకు ఒకే రకమైన చీరలు
- 18ఏళ్ళు నిండిన ప్రతీ మహిళకు చీరలు పంపిణీ చేయాలి
- మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత
- మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుంది
- గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారు
- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు నాణ్యమైన చీరలను అందిస్తుంది




మహబూబాబాద్ /కేసముద్రం /నవంబర్ 24/అక్షరం న్యూస్ :-

మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ నిర్వహిస్తోందని మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ అన్నారు. సోమవారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని



రైతు వేదికలో కేసముద్రం మండల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ పంపులు మరియు ఆగ్రో రంగాలలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన చీరలను పొలాల్లో దిష్టి బొమ్మలకు కట్టే వారాన్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను అందిస్తుందన్నారు. మహిళల సామాజిక-ఆర్థిక శక్తివంతత కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న ప్రతి పథకం మహిళల జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకువస్తోందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం అభివృద్ధి చెందుతుందని, కుటుంబం అభివృద్ధి చెందితే సమాజం సుసంపన్నమవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, వ్యాపార రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అవసరమైన సదుపాయాలన్నీ అందిస్తున్నదని అన్నారు. మహిళల ఆరోగ్య భద్రత, ఆర్థిక భద్రత, స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక దృష్టితో ఇందిరమ్మ రాజ్యం పనిచేస్తోందని తెలిపారు. ఈ చీరల పంపిణీ కేవలం ఒక పథకం మాత్రమే కాదు, మహిళల పట్ల ప్రభుత్వ మనసులోని గౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి బండారి వెంకన్న, ఆర్టీవో నెంబర్ రావుల మురళీ, మాజీ పీసీసీ సభ్యులు దాస్రు నాయక్, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఏవో, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి

- **చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించింది లేదు: పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి ఐపిఎస్.,**




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 24 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని పోలీస్ స్టేషన్ ను సోమవారం డీసీపీ భూక్యా రామ్ రెడ్డి సందర్శించారు. పెద్దపల్లి జోన్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా



గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డీసీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారం కి కృషి చేస్తూ బాధితులకు పోలీసులు పై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి ఇన్స్పెక్టర్ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐలని అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం పట్టణంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ ఇంద్రసేన రెడ్డి, ఎస్ఐ భీమేష్, రమేష్, అనూష, ఉన్నారు.



## ఫిబ్రవరి 13న స్వయంభు విడుదల

**భారీ అంచనాలతో నిర్మాణం**




ఒక సినిమా.. రెండు సంవత్సరాల కష్టం.. పదుల సంఖ్యలో సెట్స్.. వేల సవాళు ..’ అంటూ ’స్వయంభు’ విడుదల తేదీని ప్రకటించారు హీరో ’నిఖిల్’. ఆయన ప్రధానపాత్రలో భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. సంయుక్త, నభా నటేశ్ కథానాయికలు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న విడుదల కానున్నట్లు తెలుపుతూ వీడియో విడుదల చేశారు. హీరో నిఖిల్ సిద్దార్థ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పీరియడ్ వార్ యాక్షన్ డ్రామా ’స్వయంభు’ మరోసారి వార్తల్లోకి వచ్చింది. కొంతకాలంగా చిత్ర బృందం నుంచి ఎలాంటి అప్డేట్ రాకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహంలో ఉన్నారు. అయితే , ఈ రోజు మేకర్స్ చిత్రం విడుదల తేదీని ప్రకటించారు. ’కార్తికేయ 2’తో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిఖిల్ ఇప్పుడు మళ్లీ పాన్ వరల్డ్ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. మొదటిసారి దర్శకుడిగా మారుతున్న భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ డ్రామా వచ్చే ఫిబ్రవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. సినిమా మొత్తం ఎనిమిది భాషల్లో విడుదల కానుంది.

తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళం, చైనీస్, స్పానిష్, అరబిక్ భాషలలో మూవీని రిలీజ్ చేయనున్నారు. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని టీమ్ వెల్లడించింది. విడుదల తేదీ ప్రకటించిన సందర్భంగా, మేకర్స్ ’రైజ్ ఆఫ్ స్వయంభు’ అనే స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిత్రంలోని భారీ స్కేల్, యుద్ధ సన్నివేశాలు, పీరియడ్ సెట్లు, నిఖిల్ లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ వీడియోతో చిత్రం పై ఉన్న హైప్ మరింత పెరిగింది. త్వరలో ప్రమోషన్లు పెద్ద ఎత్తున ప్రారంభం కానున్నాయి. ఈ చిత్రంలో సమ్యుక్తా, నభా నటేష్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఇద్దరి పాత్రలు కూడా ప్రత్యేకంగా డిజైన్ చేసినట్టు సమాచారం. ఈ భారీ చిత్రాన్ని పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తుండగా, ప్రముఖ నిర్మాత టాగూర్ మధు ఈ సినిమాను ప్రెజెంట్ చేస్తున్నారు. సినిమాటోగ్రఫీ కె.కె. సెంథిల్ కుమార్ కాగా, ఇప్పటికే భారీ చిత్రాలకు కెమెరా వర్క్ అందించిన ఆయన విజువల్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానున్నాయి. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. యుద్ధ నేపథ్యం, భారీ సెట్స్, ఇంటెన్స్ కథ, పాన్-వరల్డ్ విడుదల ..ఈ అంశాలన్నీ కూడి ’స్వయంభు’ను నిఖిల్ కెరీర్‌లో అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా నిలబెడుతున్నాయి. విడుదల తేదీ అనౌన్స్‌మెంట్ తర్వాత పోస్టర్లు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2026 ఫిబ్రవరి వరకు కొత్త అప్డేట్లు, పోస్టర్లు, ట్రైలర్లు వరుసగా విడుదలయ్యే అవకాశం ఉంది.

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు గౌరవ ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు ఎమ్మెల్లే విజయరామణారావు
- మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పనలి
- 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీలి
- ఇందిరా మహిళా శక్తి చీరలను గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారితో జిల్లా కలెక్టర్ గారితో ఎమ్మెల్లే విజయరామణారావు గారితో కలిసి పంపిణీ చేసిన గౌరవ ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్




పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-24 అక్షరం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి

మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు.

2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు.

పేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు.

రాష్ట్రంలోనే మహిళలకు సారే అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2 లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నరు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని అన్నారు.యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు. లిలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారురామగుండం ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ,లి గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు.మహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు. సహజ మరణం పొందిన 79 మహిళల యొక్క 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, ప్రమాదవశాత్తు 10 మంది మహిళలు మరణిస్తే 10 లక్షల రూపాయల చొప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు.

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రేట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు.

ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ చిన్న, కుటీర పరిశ్రమల స్థాపనలో మహిళలు ముందు ఉండేలా చూస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అద్దెకు ఆర్టిసి బస్సులు , పెట్రోల్ బంక్ ఏర్పాటు , సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్,ఎంపిడిఓ,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గువాహటి టెస్టుపై సౌతాఫ్రికా పట్టు

- ఘోర పరాజయం దిశగా టీమిండియా
- పెవిలియన్‌కు క్యూ కట్టిన భారత బ్యాటర్లు
- 201 పరుగులకే ఆలౌటైన భారత్
- మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభణ
- సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 26/0

గువాహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్?రౌండ్? షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్?లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు. అంతకుముందు 9- 0 స్కోర్?తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7%ఇ4, 1ఇ%6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. భారత్ తొలి ఇన్నింగ్స్?లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్‌ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122- 7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహా




(0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2%ఇ4, 1ఇ%6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హర్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది. బ్యాటింగ్‌లో ఔటాఫ్ సిలబస్‌లా దూసుకొచ్చి దుమ్మురేపిన మార్కో జాన్సెన్.. బౌలింగ్‌లోనూ నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడు సిమన్ హర్మర్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో టీమిండియాకు కోలుకోలేని దెబ్బపడింది. ఇన్నింగ్స్ తేడాతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకునే దిశగా భారత్ సాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతం చేసి రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి నుంచి గట్టెక్కే అవకాశాలు లేవు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. డ్రా చేసుకున్నా సిరీస్ 1-0తో సౌతాఫ్రికా కైవసం అవుతుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అదే జరిగితే గౌతమ్ గంభీర్ కోచింగ్ కెరీర్‌లోనే ఈ పరాజయం ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0-3తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరో ఘోర పరాజయాన్ని ఖాతాలో వేసుకుంటుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలు కూడా సన్నగిల్లుతాయి.




## నవంబర్ 30 న చరిత్ర సృష్టించనున్న కోహ్లీ-రోహిత్




భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. సౌతాఫ్రికాతో త్వరలో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో స్టార్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ ఒక అరుదైన చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కలిసి 391 మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యలో క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీ కూడా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి నవంబర్ 30న సౌతాఫ్రికా పై తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కలిసి మైదానంలోకి అడుగుపెడితే వారు సచిన్-ద్రవిడ్ రికార్డును అధిగమించి, భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన నంబర్ 1 జోడీగా చరిత్ర సృష్టించనున్నారు.ఈ వన్డే సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన కేఎల్ రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. భారత గడ్డపై చాలా రోజుల తర్వాత రోహిత్-కోహ్లీ జోడీని చూడబోతున్నందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చివరిసారిగా వీరిద్దరూ స్వదేశంలో ఐపీఎల్ టోర్నమెంట్‌లో మాత్రమే కలిసి ఆడారు. రోహిత్-కోహ్లీ జోడీతో పాటు, సచిన్-ద్రవిడ్ (391), ద్రవిడ్-గంగూలీ (369), సచిన్-కుంబ్లే (367), సచిన్-గంగూలీ (341) జోడీలు కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అగ్రశ్రేణి భారత జోడీలలో ఉన్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609